క్లుప్తంగా

అర్హులకు రుణాలు అందిస్తాం

మహాముత్తారం: రుణమాఫీ అయిన రైతులందరికీ మళ్లీ రుణాలు అందజేస్తామని పీఏసీఎస్ చైర్మన్ సోమ శాంతకుమార్ అన్నారు. బుధవారం స్థానిక పీఏసీఎస్ కార్యాలయంలో డైరెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ సంఘ సభ్యుల్లో అర్హులైన రైతులకు రుణాలు అందజేస్తామని అన్నారు. అదేవిధంగా సంఘం అభివృద్ధికి పాటుపడాలని డైరెక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెలమరెడ్డి అనిల్‌రెడ్డి, డైరెక్టర్లు కంపె రాజయ్య, వేల్పుల సమ్మక్క, అజ్మీరా సుజాత, తూటి భాస్కర్‌రెడ్డి, లింగమల్ల చిన్నరాజయ్య, పీఏసీఎస్ సీఈఓ మార్క శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బీఎల్వోలకు కిట్ల పంపిణీ



కాటారం: తహసీల్‌లో బుధవారం బీఎల్వోలకు తహసీల్దార్ నాగరాజు బీఎల్వో కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎల్వోలు ఎన్నికల విధుల నిర్వహణకు అవసరమైన కిట్‌ను ఉపయోగించాలని సూచించారు. ఎన్నికల విధులను నిర్లక్ష్యం చేయకుండా అధికారుల ఆదేశాలను ఎప్పటికప్పుడు అమలు చేయాలని పేర్కొన్నారు. అలాగే ఓటర్లకు అవగాహన కల్పించి ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో బీఎల్వోలు శ్రీలత, రమ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్



భూపాలపల్లి: నూతనంగా భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన పాలుసాని లక్ష్మీనర్సింహారావు బుధవారం మర్యాదపూర్వకంగా కలెక్టర్ భవేష్ మిశ్రాను కలిశారు. కలెక్టరేట్ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేయగా కలెక్టర్ అతడిని శాలువాతో సత్కరించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిశారు.

సమస్యలు పరిష్కరించాలి



వెంకటాపురం(ఎం): మండలంలోని మీసేవ నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ ఖాజా మొహినొద్దీకు మీసేవ నిర్వాహకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెల్త్‌కార్డులను అందించాలన్నారు. వార్షిక ఎఎంసీ పేమెంట్‌ను రద్దు చేయాలని, మీసేవ స్టేషనరీని ఉచితంగా అందించాలని కోరారు. కార్యక్రమంలో భూక్య భద్రునాయక్, మాదాసు రంజిత్‌కుమార్, తడుక వేణుగోపాల్, మార్క రాజు, ప్రసాద్, నరేష్, తిరుపతి పాల్గొన్నారు.

ప్రొటోకాల్ పాటించేలా చర్యలు తీసుకోవాలి



భూపాలపల్లి రూరల్: జిల్లాలోని కాటారం, మహదేవపూర్, మల్హర్, మహాముత్తారం, పలిమెల మండలాల జెడ్పీటీసీలు, ఎంపీపీలు కొంతమంది అధికారులు అధికార పార్టీకి తలొగ్గి ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రొటోకాల్ పాటించేలా చర్యలు తీసుకోవాలని బుధవారం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాకు, జెడ్పీ సీఈఓ విజయలక్ష్మిలకు వినతిపత్రాలు ఇచ్చారు. ప్రతిపక్షాల ప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా అవమానపరిచేలా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులు వినతి పత్రం ఇచ్చారు.

పార్టీ నుంచి బహిష్కరణ

భూపాలపల్లి రూరల్: ఎంఎస్‌పీ ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీలో సభ్యులుగా కొనసాగుతున్న నోముల శ్రీనివాస్‌ను సస్పెండ్ చేసినట్లు ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జ్ కందికట్ల విజయ్ మాదిగ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీనివాస్ సంఘానికి నష్టం చేసే విధంగా వ్యవహరించడంతో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం శ్రీనివాస్‌ను సస్పెండ్ చేశామన్నారు.

ఉద్యోగులను పర్మనెంట్ చేయాలి

భూపాలపల్లి అర్బన్: సమగ్ర శిక్షలో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను వెంటనే పర్మనెంట్ చేయాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి, తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు కొటం రవీందర్ డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మె బుధవారం నాటికి 3వ రోజుకు చేరుకుంది. వీరి దీక్షకు మద్దతుగా వివిధ పార్టీల నాయకులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా, మండల కార్యాలయాల్లో వివిధ హోదాల్లో రాష్ట్ర వ్యాప్తంగా 22,000పై గా కాంట్రాక్ట్ ఉద్యోగులు గత 18 ఏళ్ల గా పనిచేస్తున్నట్లు తెలిపారు. అన్ని అర్హతలు ఉండి, పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికైన వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. పీఆర్‌టీయూ జిల్లా ప్రధానకార్యదర్శి కుసునపు కిరణ్‌కుమార్, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు, గట్ల శ్రీనివాస్‌రెడ్డి, టీపీటీఎఫ్ జిల్లా నాయకులు సేవానాయక్, పీఆర్‌టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రవీణ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి సమ్మెకు మద్దతుగా దీక్షలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎస్ఎస్ జేఏసీ జిల్లా అధ్యక్షురాలు జయవసంతలక్ష్మి, ప్రధాన కార్యదర్శి తోకల వేణు, వర్కింగ్ ప్రెసిడెంట్ చాంద్ పాషా, జాక్ సభ్యులు, అన్ని మండలాల ఎస్ఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గండ్ర సత్యనారాయణరావు

ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించాలి



ఓటరు జాబితాను పరిశీలిస్తున్న ఆర్డీఓ హనుమానాయక్

మల్హర్: ఓటర్ జాబితాను పకడ్బందీగా రూపొందించాలని మంథని ఆర్డీఓ హనుమానాయక్ సూచించారు. మండలంలోని తాడిచర్ల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన బుధవారం సందర్శించి, ఓటరు జాబితాను పరిశీలించారు. ఓటరు నమోదు ప్రక్రియపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 2, 3 తేదీల్లో మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటరు శిబిరాల నిర్వహణకు పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టాలని సూచించారు. అర్హులంతా ఓటరు నమోదు చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. మృతిచెందిన ఓటర్ల గూర్చి సంబందిత గ్రామ పంచాయతీ కార్యదర్శుల నుంచి డెత్ సర్టిఫికెట్ నిర్ధారణ చేసుకొని జాబితా నుంచి తొలగించాలని బీఎల్ఓలను ఆదేశించారు. తప్పులు లేని ఓటరు జాబితాను సిద్ధం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఆర్ఐ సరిత, బీఎల్ఓలు ఉన్నారు.

పాఠశాలల్లో ముందస్తు రక్షాబంధన్



విద్యార్థులకు రాఖీలు కడుతున్న విద్యార్థినులు



విద్యార్థులకు రాఖీ కడుతున్న విద్యార్థినులు

మల్హర్: మండలంలోని తాడిచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో హెచ్ఎం కుమారస్వామి, శ్రీసాయివాణి విద్యానికేతన్ పాఠశాలలో కరస్పాండెంట్ సంపత్‌రావు ఆధ్వర్యంలో బుధవారం ముందస్తు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తోటి విద్యార్థులకు రాఖీ కట్టారు.

'ఆదర్శ'లో ముందస్తు రక్షాబంధన్

కాటారం: స్థానిక ఆదర్శ హై స్కూల్‌లో బుధవారం ముందస్తుగా రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు విద్యార్థులకు రాఖీలు కట్టి సోదరి సోదరభావాన్ని చాటుకున్నారు. పాఠశాల చైర్మన్ జనగామ కరుణాకర్‌రావు మాట్లాడుతూ రక్షాబంధన్ అన్నా చెల్లిలు, అక్కా తమ్ముళ్ల ఆత్మీయతకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ జనగామ కార్తీక్‌రావు, ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టేకుమట్ల(రేగొండ): రేగొండలో బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం ముందస్తు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు దాసరి తిరుపతిరెడ్డికి బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బీజేవైఎం ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో రెండో ఎస్సై మాధవ్‌కు పాఠశాల విద్యార్థులచే రాఖీ కట్టించారు. కార్యక్రమంలో లింగారెడ్డి, బుచ్చిరెడ్డి, రాజు, రఘు, మల్లయ్య, రమణారెడ్డి, వరప్రసాద్, రాకేష్, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



ఎస్సై మాధవ్‌కు రాఖీ కడుతున్న విద్యార్థినులు

హెల్మెట్ తప్పకుండా ధరించాలి



వాహనాలను తనిఖీ చేస్తున్న సెకండ్ ఎస్సై ఎండీ. షాఖాన్

చిట్యాల: వాహనాదారులు రోడ్డు వెంట వెళ్లేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సెకండ్ ఎస్సై ఎండీ. షాఖాన్ తెలిపారు. బుధవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ సమీపంలో తన సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాదారులు ప్రతి ఒక్కరు అనుమతి పత్రాలు ఉండాలన్నారు. మైనర్లు వాహనాలను నడపరాదని అన్నారు. ఎవరైనా మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఇద్దరికి జరిమాన విధించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు



వెలిశాలలో సీసీ కెమెరాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై సుధాకర్

టేకుమట్ల : ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, గ్రామాల్లో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై గట్ల సుధాకర్ అన్నారు. బుధవారం మండలంలోని గర్మిళ్ళపల్లిలో మేము సైతంలో భాగంగా సర్పంచ్ నల్లబెల్లి రమారవీందర్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లోని కూడలిలో, రద్దీ ప్రాంతంలో, గ్రామ ప్రారంభం, చివరలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎవరైనా అనుమానిత వ్యక్తులు వస్తే సులభంగా గుర్తించవచ్చని అన్నారు. గ్రామంలో స్వచ్ఛందంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం అభినందించదగ్గ విషయమన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో అందరి సహకారంతో పూర్తిస్థాయిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, నేర రహిత మండలంగా మార్చుకుందామని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఏనుగు లచ్చిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహానికి రాఖీ కట్టిన విద్యార్థినులు



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి రాఖీ కడుతున్న విద్యార్థినులు

భూపాలపల్లి రూరల్: సమాజంలో సగభాగమైన మహిళలను పురుషులతో సమానంగా సమాన హక్కులు కల్పించిన మహానాయకుడు మహిళా లోకానికి రక్షకుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేడ్కర్ అని ధర్మసమాజ్ పార్టీ జిల్లా విద్యార్థి విభాగం కన్వీనర్ మందపల్లి హరీష్ అన్నారు. పార్టీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో మహిళలు, విద్యార్థినిలు బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం వల్ల దేశంలో పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో మహిళలు సమాన హక్కులు పొందుతున్నారన్నారు. కార్యక్రమంలో ధర్మ సమాజ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యార్థి విభాగం పట్టణ ప్రచారకులు మహర్షి అశోక్, దశరథం, రాజ్ కుమార్, కిరణ్, విజయ్, మహేష్, మహిళలు, దివ్య, మనిషా, రజిత, రమ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న నాయకులు

మహాముత్తారం : ఇటీవల నూతన తహసీల్దార్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన నగునూరి శ్రీనివాస్‌ను బుధవారం తహసీల్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సోమ శాంతకుమార్, సింగిల్ విండో డైరెక్టర్లు అల్లాఉద్దీన్, తూటి భాస్కర్‌రెడ్డి, రేగులగూడెం సర్పంచ్ భూసి దేవేందర్‌రెడ్డి, గంట కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

కొత్త రేషన్ కార్డులు అందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కీర్తిరెడ్డి

భూపాలపల్లి రూరల్: రాష్ట్రంలోని పేదలు కేంద్ర ప్రభుత్వం అందించే ఉజ్వల గ్యాస్ పథకం ద్వారా గ్యాస్ సిలిండర్‌పై అందించే రూ. 400 సబ్సిడీని తెల్లరేషన్ కార్డులేక పోవడంతో కోల్పోతున్నారని, వెంటనే బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని పేదలకు రేషన్‌కార్డులు అందించాలని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర నాయకులకు పేదలపై ప్రేమ ఉంటే పెంచిన కరెంటు బిల్లులు, ఇంటిపన్నులు, రిజిస్ట్రేషన్ ఫీజులు తగ్గించాలన్నారు. పార్టీ కార్యకర్తలు కీర్తిరెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేయించారు. పార్టీ కార్యర్తలకు, జర్నలిస్టులకు కీర్తిరెడ్డి రాఖీలు కట్టి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు రాంచంద్రారెడ్డి, అర్బన్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, సురేష్, పద్మ, మల్లేష్, రాజు, కిరణ్, గణేష్, కొమురయ్య, రాకేష్‌రెడ్డి, గణేష్, రవి నాయక్ పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ కోసం రిలే దీక్షలు



రిలే దీక్షలో నినాదాలు చేస్తున్న జేఏసీ నాయకులు

మహదేవపూర్ : మండల కేంద్రంలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం రిలే నిరాహారదీక్షలు బుధవారం జేఏసీ నాయకులు ప్రారంభించారు. మహదేవపూర్ పాత తాలుకా కేంద్రం ఉన్నందున కాటారంను కాకుండా మహదేవపూర్‌ను రెవెన్యూ డివిజన్‌గా ప్రభుత్వం ప్రకటించాలని దీక్షలు చేస్తున్నట్లు నాయకులు తెలిపారు. వెంటనే ప్రభుత్వం రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బెల్లంపల్లి సురేష్, మోతె సాంబయ్య, చెన్నెరి వెంకటయ్య, దుర్గయ్య, ధర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల పంపిణీ



లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను ఇస్తున్న మల్హాల్‌రావు

మల్హర్: ప్రభుత్వం స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను బుధవారం ఎంపీపీ మల్హాల్‌రావు, తహసీల్దార్ శ్రీనివాసులు పంపిణీ చేశారు. ఇళ్ల స్థలాలను క్రమబద్ధీకరించుకునేందుకు ప్రభుత్వం జీఓ నెం 58, 59 జీఓలను జారీ చేసిన విషయం తెలిసిందే. మండలంలోని తాడ్వాయికి చెందిన 25 మంది లబ్ధిదారులకు తహసీల్దార్ కార్యాలయంలో ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ నరేష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



టేకుమట్ల: బాధితురాలికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందిస్తున్న గండ్ర గౌతమ్‌రెడ్డి



ఆర్థికసాయం అందిస్తున్న విద్యుత్ అధికారులు

టేకుమట్ల(గోరికొత్తపల్లి): గోరికొత్తపల్లి మండలంలోని చెన్నాపూర్ గ్రామానికి చెందిన మాచపాక లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు గండ్ర గౌతమ్‌రెడ్డి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఆర్థిక సాయం అందించారు. అలాగే అదే గ్రామానికి చెందిన దుప్పటి సరోజన ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొంది సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా వచ్చిన సీఎంఆర్‌ఎఫ్ రూ.24వేల చెక్కును బాధితురాలికి అందించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల నాయకులు, యువజన నాయకులు ఉన్నారు.

అలాగే మండలంలోని రామకిష్టాపూర్(టి)కు చెందిన విద్యుత్ ఉద్యోగి బందెల రాజబాబు మంగళవారం రాత్రి ప్రమాదవశాత్తు పడిపోగా తలకు గాయమై మృతి చెందాడు. బుధవారం విద్యుత్ ఉద్యోగుల సంఘం(ఐఎన్‌టీయూసీ-327) ఆయన కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. అందించిన వారిలో విద్యుత్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కట్ల సదయ్య, కార్యదర్శి నిమ్మల మల్లేశం, అధికారులు శ్రీనివాస్, కనుకయ్య, శోభన్‌బాబు, రాజు, నవీన్, అశోక్, రాజేందర్, రవిందర్, కిరణ్, రమేష్, శశికుమార్ తదితరులు ఉన్నారు.

పైపులైన్ లీకేజీతో తాగునీరు వృథా




లింగాల క్రాస్‌వద్ద పైపు పగిలి వృథాగా పోతున్న తాగునీరు

టేకుమట్ల(రేగొండ): రేగొండ మండలంలోని లింగాల క్రాస్ వద్ద డీబీఎం 38 కాలువ వద్ద మిషన్ భగీరథ పైపు లీకై కొన్ని నెలలుగా తాగునీరు వృథాగా పోతుంది. పైపు మరమ్మతు మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా కొన్ని నెలలుగా తాగునీరు వృథాగా పోతుంది. రక్షిత మంచినీటిని ప్రజలకు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టగా అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా పైపులైన్ లీకేజీ దర్శనమిస్తుంది. మిషన్ భగీరథ అధికారులు స్పందించి లీకేజీ పైపులకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు వేడుకుంటున్నారు.

అర్హులకు రుణాలు అందిస్తాం

మహాముత్తారం: రుణమాఫీ అయిన రైతులందకీ మళ్లీ రుణాలు అందజేస్తామని పీఏసీఎస్ చైర్మన్ సోమ శాంతకుమార్ అన్నారు. బుధవారం స్థానిక పీఏసీఎస్ కార్యాలయంలో డైరెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ సంఘ సభ్యుల్లో అర్హులైన రైతులకు రుణాలు అందజేస్తామని అన్నారు. అదేవిధంగా సంఘం అభివృద్ధికి పాటుపడాలని డైరెక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెలమరెడ్డి అనిల్‌రెడ్డి, డైరెక్టర్లు రాజయ్య, సమ్మక్క పాల్గొన్నారు.

విద్యాసంస్థలపై చర్య తీసుకోవాలి



ఏఎంఓ కు వినతిపత్రం అందిస్తున్న ఏబీఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ బోడ రాజు

ములుగు : జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న విద్యా సంస్థలపై తగిన చర్యలు తీసుకోవాలని అంబేడ్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ (ఏబీఎస్ఎఫ్) జిల్లా కన్వీనర్ బోడ రాజు అధికారులను డిమాండ్ చేశారు. ఈ మేరకు డీఈఓ కార్యాలయంలో ఏఎంఓ బద్దం సుదర్శన్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ జిల్లాలో కొన్ని ప్రైవేట్ విద్యా సంస్థలు అర్హతలేని అధ్యాపకులను నియమించుకుని బోధన చేయిస్తున్నారని ఆరోపించారు. ఫైర్ సేఫ్టీ లేకుండా పాఠశాలలను నడుపుతున్నారన్నారు. ఫిట్‌నెస్ లేని బస్సులలో విద్యార్థులను తరలించడం నేరం అని తెలిసినా విద్యాసంస్థలకు ఉన్నతాధికారులు ఎందుకు సహకరిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సంఘం కోకన్వీనర్ మారెపల్లి నవీన్, టౌన్ కన్వీనర్ రామగిరి రాజు, విజయ్ పాల్గొన్నారు.

డిక్లరేషన్ సభను విజయవంతం చేయండి

మంగపేట: ఆదివాసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 4న మంగపేటలో నిర్వహించనున్న ఆదివాసీ డిక్లరేషన్ సభను విజయవంతం చేయాలని సంఘం నాయకురాలు పాయం అనిత బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. 5వ షెడ్యూల్ పరిధిలోని ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీ మహిళలు విద్య, ఉపాధి, సామాజిక రంగాల్లో అభివృద్ధిలో వెనుకబడి ఉన్నారని ఆమె పేర్కొన్నారు. ఆదివాసీ మహిళలు అభివృద్ధి కావాలంటే పోరాటంలో భాగస్వాములు కావాలన్నారు. మహిళలు చైతన్యవంతులై పోరాటం ద్వారా డిమాండ్లను సాధించుకోవాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు మహిళలను చిన్నచూపు చూస్తు వారి సమస్యలను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఏజెన్సీల్లో వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం చేస్తున్నవారిని రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. పోడు భూముల హక్కుపత్రాల మంజూరీలో మహిళలకు అన్యాయం జరిగిందన్నారు. రీ సర్వే చేపట్టి పెండింగ్‌లో ఉన్న సాగుభూములకు హక్కుపత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబాలకు బియ్యం అందజేత



బాధిత కుటుంబానికి బియ్యం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మంగపేట: మండలంలోని కమలాపురం గోదావరి రోడ్డు ప్రాంతానికి చెందిన బండారి రాజు ఇటీవల మృతి చెందగా ములుగు ఎమ్మెల్యే ధనసరి అనసూర్య (సీతక్క) ఆదేశాల మేరకు కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం బుధవారం అందజేశారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు పెద్ది నర్సింహారావు, నాయకులు భగవాన్‌రెడ్డి, సిద్ధాబత్తుల జగదీష్ పాల్గొన్నారు.